# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 152 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 10 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్





## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

### ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలు
### కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని ..మిగతా 2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి

### నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకుంటే సుమోటో కేసు
### స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించిన హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటో కేసుగా విచారిస్తామని పేర్కొంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భారాస, భాజపా నేతలు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై వేటు వేయాలని భారాస నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్ వేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వీటన్నింటిని కలిపి హైకోర్టు విచారించగా.. సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఇదిలాఉంటే.. బీఆర్‌ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలుగుతోంది.

## హైకోర్టు తీర్పుపై బీఆర్‌ఎస్ హర్షం

తెలంగాణలో
ఉప ఎన్నికలు ఖాయం
పార్టీ మారిన వారు
మాజీలు కాక తప్పదు
ప్రభుత్వానికి
చెంపపెట్టు: కేటీఆర్




2

## తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు




### విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లకుండా వెసలుబాటు
### ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
### నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచ్చుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ' మీ ..మిగతా 2లో

## పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మా సిటీ

### సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలి
### ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ శివారులోని గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు ..మిగతా 2లో

## భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం



### కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
### ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
### మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు
### తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
### యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు
### డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
### భారీ వర్షాలు, వరదలపై మంత్రి పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా ..మిగతా 2లో



## బీమా పాలసీలపై జీఎస్టీ నిర్ణయం వాయిదా

### క్యాన్సర్ మందులపై జీఎస్టీ 5 శాతానికి తగ్గింపు
### స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి కుదింపు
### జీఎస్టీ మండలి భేటీలో నిర్మలా సీతారామన్ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా పడింది. నవంబర్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం వెలువడనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలపై, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది. కౌన్సిల్ సమావేశం అనంతరం సమావేశం వివరాలను విలేకరుల సమావేశంలో మంత్రి వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల ..మిగతా 2లో

## సుప్రీంలో కోల్‌కతా ఘటనపై విచారణ

### లాయర్ తీరుపై సీజేఐ అసహనం
### స్వరం తగ్గించుకోవాలని జస్టిస్ చంద్రచూడ్ వార్నింగ్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సోమవారం సుప్రీంలో విచారణ జరిగింది. ఆ సయమంలో ఓ లాయర్ తన వాదనలు వినిపిస్తూ బిగ్గరగా అరిచారు. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకున్నారు. స్వరాన్ని తగ్గించుకోవాలంటూ ఆ లాయర్‌కు వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఆ లాయర్ క్షమాపణలు చెప్పారు. వాదనలు జరుగుతున్న సమయంలో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. నిరసన ప్రదర్శనలో ఓ లాయర్ రాళ్లు రువ్వినట్లు తన వద్ద ఫోటోలు, వీడియోలు ఉన్నాయని పేర్కొ న్నారు. ఆ సమయంలో అడ్వకేట్ కౌస్తవ్ భాగ్చి మాట్లాడుతూ.. ఓ సీనియర్ న్యాయవాది కోర్టులో ఎలా అలాంటి వ్యాఖ్యలు చేస్తారని ప్రశ్నించారు. అదే సమయంలో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోర్టు బయట జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నారా, గడిచిన రెండు గంటల నుంచి మిమ్మల్ని గమనిస్తున్నానని, గొంతును తగ్గించి మాట్లాడాలంటూ పేర్కొన్నారు. ముగ్గురు ..మిగతా 2లో

## వచ్చే నెలలో హరియాణా అసెంబ్లీ ఎన్నికలు

### కాంగ్రెస్‌తో పొత్తు లేదని తేల్చిన పార్టీ చీఫ్ సుశీల్
### ఒంటరిగానే పోటీ చేస్తాం: ఆప్ ప్రకటన



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టత ఇచ్చింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పొట్టుకోవడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతామని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. సోమవారం మధ్యాహ్నం ..మిగతా 2లో

# తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

మొదటి పేజీ తరువాయి...

సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో పాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు




తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిఎ÷-లొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్శిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.



## పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మా సిటీ

మొదటి పేజీ తరువాయి...

చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

## బీమా పాలసీలపై జీఎస్టీ నిర్ణయం వాయిదా

మొదటి పేజీ తరువాయి...

బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై నవంబర్‌లో జరిగే భేటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ రేటును 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి జీఎస్టీని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి తర్వాత జీఎస్టీ పరిహార సెస్సు కొనసాగించాలా? వద్దా? అనే అంశంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్టీ అంశాలపైనా చర్చించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సమావేశంలో ప్రదర్శించామన్నారు. 'క్యాసినో ఆదాయం 30శాతం పెరిగింది. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తుంది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోలేదు. ఆ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశాం. ఆరోగ్య బీమాపై రేటును అంచనా వేయడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదిక అందిస్తుందని నిర్మలా వెల్లడించారు. తీర్థయాత్రల కోసం హెలికాప్టర్ సేవల నిర్వహణపై పన్ను ఐదు శాతానికి తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఉత్తరాఖండ్ మంత్రి ప్రేమ్ చంద్ అగర్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. కేదార్‌నాథ్, బద్రీనాథ్ తదితర మతపరమైన తీర్థయాత్రలకు భక్తులను తీసుకెళ్లే హెలికాప్టర్ సేవలపై 18శాతం నుంచి 5శాతానికి పన్ను తగ్గించామన్నారు. వివిధ వర్గాల ప్రజలకు ఉపయోగపడేవిధంగా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. దీంతోపాటు 2026 మార్చి తర్వాత జీఎస్టీ సెస్ కొనసాగింపుపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది.

## వచ్చే నెలలో హరియాణా అసెంబ్లీ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

హరియాణా ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ చీఫ్ సుశీల్ గుప్తా విలేకర్లతో మాట్లాడుతూ.. పొత్తు విషయాలను వెల్లడించారు. బలమైన కాంగ్రెస్‌తో కలిసి పొత్తు పెట్టుకోని అసెంబ్లీ ఎన్నికల్లో వెళ్లాలని తాము వేచి చూశామన్నారు. ఆ క్రమంలో తాము సహనంతో వేచి చూశామని చెప్పారు. అనంతరం తమ పార్టీ అభ్యర్థులతో జాబితాను విడుదల చేసేందుకు సిద్ధమయ్యామని వివరించారు. అయితే తాము జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నామన్న విషయం మరవరాదని ఈ సందర్భంగా సుశీల్ గుప్తా పేర్కొన్నారు. ఆ కొద్ది సేపటికే 20 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ఆప్ విడుదల చేసింది. మరికొన్ని గంటల్లో మిగిలిన అభ్యర్థుల జాబితాను సైతం ప్రకటిస్తామని పార్టీ స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీని గద్దె దించేందుకు కాంగ్రెస్, ఆప్ పొత్తు పెట్టుకోంటాయని ఓ ప్రచారం అయితే బలంగానే సాగింది. ఆ క్రమంలో ఇరు పార్టీలు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపాయి. కానీ సీట్ల సర్దుబాటులో ఈ రెండు పార్టీలు ఏకభిప్రాయానికి రాలేకపోయాయనే ఓ చర్చ సైతం సాగుతుంది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో పలు సీట్ల కోసం ఆప్ పట్టు పట్టగా.. అందుకు కాంగ్రెస్ పార్టీ ససేమీరా అందని సమాచారం. దీంతో మీకు మీరే.. మాకు మేమే అన్నట్లుగా ఈ రెండు పార్టీల వైఖరి స్పష్టమైంది. ఇక హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ వేసేందుకు తుది గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయింత్రంతో ముగియనుంది. అలాగే ఇటీవల సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హరియాణాలో కాంగ్రెస్, ఆప్ పార్టీలు కలిసి మొత్తం 10 స్థానాల్లో పోటీ చేశాయి. 9 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలపగా.. ఆప్ పార్టీ ఒక్క స్థానంలో అభ్యర్థిని బరిలో దింపింది. కాంగ్రెస్ పార్టీ 5 ఎంపీ స్థానాలను గెలుచుకోగా.. ఆప్ పార్టీ మాత్రం ఒక్క స్థానంలో పోటీ చేసి.. ఆ స్థానంలో సైతం ఓటమి పాలైంది. దీంతో హరియాణాలో ఆప్ పార్టీ ప్రభావం చాలా బలహీనంగా ఉందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగానే ఆప్‌తో పొత్తుపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది.



గద్వాల పట్టణం నదీ అగ్రహారంలోని కృష్ణానదీలో గణనాథులను నిమజ్జనం చేస్తున్న భక్తులు

## నిమజ్జానికి తరలివెళ్తున్న గణనాథులు

### కృష్ణానది వద్ద బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో వినాయక ప్రతిమలకు ఘనంగా పూజలు నిర్వహించి మేళ తాళాలతో సోమవారం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. యువత బోలో గణేష్ మహారా జ్ కే జై, బైబై వినాయక అంటూ ఉత్సాహంగా వినాయక విగ్రహాలకు పూజలు చేసి డిసిఎం, బొలేరో, ట్రాక్టర్‌లపై ఊరేగింపు నిర్వహించారు. సోమవారం చాలా చోట్ల వేడుకలకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. డీజే చప్పుళ్లు, చిన్నారులు, యువత నృత్యాల మధ్య గణనాథుడిని ఊరేగింపుగా తరలించి నదీఅగ్రహారంలోని కృష్ణానదిలో నిమజ్జనం చేస్తున్నారు. భక్తులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథులను గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. నదీ అగ్రహారం కృష్ణానదీ వద్ద గద్వాల పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాగ కృష్ణానదీ భారిగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు.

## హైకోర్టు తీర్పుపై బిఆర్‌ఎస్ హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం): బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయంపై బీఆర్‌ఎస్ పార్టీ హై కోర్టులో ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్ వేసింది. తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై భారాస సానుకూలంగా స్పందించింది. ఈ తీర్పుతో ఇక ఉప ఎన్నికలు ఖాయమని పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్డు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్డు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్డు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.

## అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ల సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సి.డి.పి.ఓ) స్వాతి ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు ప్రతి నెలా సమావేశం కోసం శాశ్వత భవన సముదాయాన్ని నిర్మించాలని, ఇప్పుడు తాత్కాలికంగా ప్రభు త్వ స్కూళ్ళలో సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశాలు ఉదయం నుండి సాయంత్రం వరకు జరగడంతో సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని, అంగన్వాడీ సెంటర్లలో కూడా సరైన టాయిలెట్స్ లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ... అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, పక్కా భవనం నిర్మించేంత వరకు ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసుకుంటే దాని ఖర్చు తానే భరిస్తానని, అంగన్వాడీ సెంటర్లలో కూడా తనకున్న పరిచయాల ద్వారా దాతల సహకారంతో అంగన్వాడీ టీచర్లు, పిల్లల కోసం సరైన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తానని,నియోజకవర్గంలోని 77 అంగన్వాడీ కేంద్రాలను తానే స్వయంగా పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సి.డి.పి. ఓ స్వాతి సూపర్వైజర్లు జయశీల,వింధ్యావాహిని అంగన్వాడీ టీచర్లు మీనాక్షి, రాణి,మమత,రాజ్యలక్ష్మి, శోభారాణి,రమాదేవి,విజయలక్ష్మి, సంధ్యా, భాగ్యరేఖ, వింధ్యా వాహిని తదితరులున్నారు.



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు

## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

మొదటి పేజీ తరువాయి...

పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 ఓ÷ఔనీలీ వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని.. తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు. ఈ కేసు.. 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పూనీలీ క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి ఓ÷ఔనీలీ తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో ఓ÷ఔనీలీ కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

## సుప్రీంలో కోల్‌కతా ఘటనపై విచారణ

మొదటి పేజీ తరువాయి...

జడ్జీల ముందు మీరు మాట్లాడుతున్నారని, మీరేమి జనాలను ఉద్దేశించి మాట్లాడటం లేదని సీజే తెలిపారు. సీజే వార్నింగ్‌తో లాయర్ క్షమాపణలు చెప్పారు. వచ్చే మంగళవారం లోపు వైద్యురాలి హత్యాచారం కేసుపై కొత్త రిపోర్టును సమర్పించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

మొదటి పేజీ తరువాయి...

శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి పక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆ÷-లనైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృక్పథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్/బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బ తిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన మరమత్తులను శాశ్వత ప్రతిపాదికన చేపట్టాలని సూచించారు. తాత్కాలిక మరమత్తులతో ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాటశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వివరాలను 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు.÷ూరీ వర్షాలు, వరదలకు చాలా ఇండ్లల్లోకి నీరు చేరి ఇంటి యజమాని భూ పత్రాలు, ఆస్తి పత్రాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు విలువైన పత్రాలు తడిచి పోయాయి, కొట్టుకుపోయాయి. ఈ బాధితులందరూ స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఆ డూప్లికేట్ పత్రాలను అందిస్తారని ఈ విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతి గింజను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్లనే సూర్యపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగింది. ఆ వ్యర్థాలతో వరద నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. జరిగిన నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. రెండు ఏజెన్సీలు 18 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలను పోశారని అధికారులు వివరించారు.

# మూడవ రోజు పత్తికుంటలో వినాయకుల నిమజ్జనం


పత్తి కుంట లో వినాయకుని నిమజ్జనం చేయడానికి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు


పత్తి కుంట లో నిమజ్జనం చేయడానికి వినాయకుని తీసుకువస్తున్న భక్తుడు


పత్తి కుంట కొలనులో వినాయకునికి నిమజ్జనం చేస్తున్న దంపతులు


పత్తి కుంట చెరువు

బుద్వేల్, సెప్టెంబర్9(ప్రభాత ఉదయం) : పత్తి కుంటలో వినాయక నిమజ్జనాలు సోమవారం జోరందుకున్నాయి. వినాయక విగ్రహాలు ప్రతిష్టించి మూడవ రోజు కావస్తున్న సందర్భంగా భక్తులు తమ ఇండ్లలో ప్రతిష్టించుకున్న గణనాధులను నిమజ్జనం చేశారు. అందుకోసం జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ తదితర శాఖల అధికారులు పత్తి కుంట చెరువువు వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఒక క్రేన్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైట్లు , స్టేజి ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది ని చెరువు వద్ద అందుబాటులో ఉంచారు.

**అన్ని ఏర్పాట్లు చేసాం : డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట, పల్లె చెరువు, మీరాలం చెరువు వద్ద వినాయకుల నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ తెలిపారు.


నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర పీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... మహేష్ కుమార్ గౌడ్ పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి పిసిసి అధ్యక్షుడిగా నియమించబడటం ఎంతో అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాల నాయకులు, ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# హైదర్‌గూడలో కన్నుల పండువగా వినాయక నవరాత్రులు


హైదర్ గూడ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాదుని సన్నిధిలో అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


అన్న దాన కార్యక్రమం


అత్తాపూర్ లక్ష్మి రామ్ హారన్ అపార్ట్ మెంట్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ ఆడుతున్న మహిళా భక్తులు

బుద్వేల్, సెప్టెంబర్9(ప్రభాత ఉదయం) : హైదర్ గూడ బస్తీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగ జరుగుతున్నాయి. వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో సోమవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. భజనలు చేసి వినాయకుని కి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**లక్ష్మి రామ్ హారన్ అపార్ట్ మెంట్‌లో మహిళా భక్తుల బతుకమ్మ సంబరాలు :**

హైదర్ గూడ లక్ష్మీ రామ్ హారన్ అపార్ట్ మెంట్ లో ప్రతిష్టించిన వినాయకుని సన్నిధి లో మహిళా భక్తులు బతుకమ్మ ఆడి సంబరాలు చేసుకున్నారు.



ఉప్పర్ పల్లి కోర్టు చౌరస్తాలో స్వర్గీయ యాదవ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## తొలి తరం తెలంగాణ ఉద్యమ నేత సామ యాదవ రెడ్డికి ఘనంగా నివాళులు

### స్వర్గీయ యాదవ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన స్థానిక నాయకులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) తొలితరం తెలంగాణ ఉద్యమ నేత సామ యాదవ రెడ్డి 47వ వర్ధంతి ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో స్థానిక నాయకులు నిర్వహించారు. సోమవారం ఉప్పరపల్లి కోర్టు చౌరస్తా లో గల స్వర్గీయ యాదవ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సామ భూపాల్ రెడ్డి , స్థానిక నాయకులు కొలను సుభాష్ రెడ్డి , సామా నవీన్ రెడ్డి, ఏ మధుసూదన్ రెడ్డి,ఎం కొమురయ్య , మ్యాదం రామేశ్వరరావు , బొక్క బాల్ రెడ్డి, మల్లారెడ్డి, రేస్ నరసింహారెడ్డి, కిట్టు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి ,రవి, ప్రశాంత్ ,ఎస్ విజయ్ కుమార్ , జాలిగం చిత్తారి , సుధాకర్ రెడ్డి ,జయానంద్ రెడ్డి , ఉప్పర్ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.


వి జెపాల్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి


హేమావతి పేట పెద్ద చెరువు చిత్రపటం

## ప్రేమావతి పేట్ పెద్ద చెరువు కబ్జా నుండి కాపాడాలి

### ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ పెద్ద చెరువు ను ప్రెస్టేజ్ కంపెనీ పూడ్చి అపార్ట్మెంట్ లు,విల్లాలు నిర్మిస్తుందని ఎఫ్ పి ఎల్, బఫర్ జోన్లలో నిర్మిస్తున్న ఈ నిర్మాణాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ పెద్ద చెరువు నేషనల్ హైవేకు అనుకొని ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకురావడం జరిగింది అప్పుడు ఉన్న అధికారులు ఈ చెరువుని ఎక్కడ కూడ ధరణిలో కనిపించకుండా చేశారని ఆరోపించారు. పెద్ద చెరువు సర్వే నెంబర్స్:81,82,83,84,85,87,88,89,90,239 లలోమొత్తం ఎఫ్ టి ఎల్ లో ఉందని, చెరువుకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్స్: 41,42,43,44,65,78,86,91,330, లలో 30 మీటర్ల వరకు బఫర్ జోన్ లోకి వస్తాయన్నారు. హైడ్రా, ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్, అధికారులు మాత్రం ఈ చెరువు లో జరుగుతున్న నిర్మాణాల పట్ల పట్టించుకోవడం లేదన్నారు. పక్కనే పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు కొత్తగా ఒక బడా సంస్థ నిర్మాణాలు నిర్వఇస్తున్నారు. 2021 సంవత్సరంలో అప్పచెరువు తెగి నీళ్లన్నీ ఈ యొక్క చెరువులోకి రావడం జరిగింది. అప్పుడు నిండుకుండలాగా ఉన్న చెరువుని మట్టి పోసి పెద్ద పెద్ద అపార్ట్మెంట్లను కట్టడానికి నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు ని సర్వే చేసి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ గుర్తించాలన్నారు. బఫర్ జోన్ లో కటే భవనాలను అపాలని అధికారులను కోరారు.


వినాయకుని దర్శించుకుంటున్న శ్రీ శివ సాయి కాలనీకి చెందిన విశాల్ వైద్య కుటుంబ సభ్యులు


వినాయకునికి పూజలు చేస్తున్న ఈ. శ్రీకాంత్, ఎన్. వెంకటేష్, యస్వంత్ తదితరులు

## ఎమ్మెల్యేల అనర్హత ఫిటీషన్‌ల పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం: మాజీ మంత్రి సబితా రెడ్డి

### ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంప పెట్టు:పట్లోళ్ళ కార్తిక్ రెడ్డి


మాజీ మంత్రి సబితా రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్


రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యం అని మాజీ మంత్రి సబితా రెడ్డి అన్నారు. సోమవారం బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా సబితా రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీ ఆర్ ఎస్ గెలుపు తథ్యం ఉన్నారు. బి ఆర్ ఎస్ యువ నేత కార్తీక్ మాట్లాడుతూ..రాజేంద్రనగర్ లో బై ఎలక్షన్ లో గులాబీ జెండా జండా ఎగురుతుందన్నారు రాజేంద్రనగర్ గడ్డపై పట్లోళ్ళకార్తీక్ ని ఎమ్మెల్యేగా గెలుపించుకొని తీరుతమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ నాయకులు ఎస్ వెంకటేష్, సోమా శ్రీనివాసు గుప్తాలు , బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో జంటనగరాలహైదరాబాద్ పాలమూరు కురువ సంఘం అధ్యక్షులు %దీ=ా% నాయకులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ సోమ శ్రీనివాస్ గుప్తా రాము యాదవ్ , అక్కెమ్ రఘు యాదవ్ ,బండ్ల రాజేష్ భగవాన్ దాస్,, ఉప్పల్ శీను, కొంపల్లి జగదీష్ ,కార్తీక్ ముదిరాజ్ ,అరుణ్ ముదిరాజ్ ,సోమ సందీప్ గుప్తా, కిషోర్, రవి ముదిరాజ్ ,శివ రాయుడు, రామకృష్ణ, రాజ్ కుమార్ ,పూజారి రవి ,ఆకుల శ్రీనివాస్, అంగత్ రిషి భాస్కర్, నవీన్ ముదిరాజ్, రెనాల్ట్ తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికులందరికీ భీమ కార్డులు ఇవ్వాలి: కుర్మయ్య

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) భవన నిర్మాణ కార్మికుల అందరికీ ప్రభుత్వం భీమా కార్డులు అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి కుర్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు కార్యాలయంలో కాటేదాన్ ఏరియాలో నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి కుర్మయ్య,సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండలం కన్వీనర్ జాజాల రుద్రకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా కురుమయ్య, రుద్ర కుమార్ లు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతంలో రోజు కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉందని,అందులో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి రాష్ట్రంలో ఉన్న లేబర్ అధికారులు స్పందించి అడ్డాల దగ్గర భవన నిర్మాణ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ కార్డు వసతి కల్పించాలన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు నిరంతరం పర్మినెంట్ గా ఉండే విధంగా అడ్డాను లేబర్ అధికారులు ఏర్పాటు చేయాలి ప్రస్తుతానికి కాటేదాన్ స్వప్న థియేటర్ ముందు కార్మికులందరూ తమ పని కోసం నిలబడుతుంటే అక్కడ ఉన్న షాప, థియేటర్ యజమానులు ఇక్కడ నిలబడదని దుర్భాషలాడుతూ నెట్టి వేస్తున్నారన్నారు. ఈ ప్రాంతానికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఇండస్ట్రీ ఏరియా స్థలం కానీ ప్రభుత్వ స్థలం ఉన్న ప్రాంతంలో పర్మనెంట్ గా భవన నిర్మాణ కార్మికులకు షెడ్డు ఏర్పాటు చేసి బాత్రూం వసతి కల్పించి చుట్టుపక్కల ఉన్న షాప్ యజమానులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్మనెంట్ అడ్డం ఏర్పాటు చేయాలి అలాగే అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్నటువంటి భావన నిర్మాణ కార్మిక ఇన్సూరెన్స్ లో లక్షల రూపాయల నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును ఎల్ఐసి సంస్థ కు ఇవ్వాలని ప్రయత్నం చేస్తుందని అరపించారు. ప్రభుత్వం ఈ నిర్ణయం ఉ పసంహరించుకోవాలని ఈనెల 23వ తేదీన రంగారెడ్డి జిల్లా డిస్టిక్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మన సమస్యలు మన సంక్షేమ బోర్డులో మన రావాల్సిన స్కీములు ఇతర సమస్యలన్నీ పరిష్కరించేందుకు పోరాడి సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు .కాటేదాన్ అడ్డాకు నూతన కమిటీని... కమిటీ అధ్యక్షులు సోమల నాయక్. ఉపాధ్యక్షులుగా కేశవులు శేఖర్, కొండయ్య. జయన్న, కార్యదర్శిగా జై మన్యం, సహాయ కార్యదర్శి లు ప్రకాష్, నాగార్జున్ లుగా కోశాధికారులు బి రవి కుమార్, ఎం నిరంజన్, కార్యనిర్వాణ అధికారులు బి రాములు , బి లక్ష్మణ్, బి తిరుపతయ్య ,పి నర్సింహులు, కమిటీ సభ్యులు గా ఎన్నికయ్యారు.

## రాజేంద్రనగర్‌లో పటిష్టమైన బిఆర్‌ఎస్ నాయకత్వాన్ని తయారు చేద్దాం: మాజీ మంత్రి సబితా రెడ్డి


మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస గుప్తా


మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డిని కలిసిన బాబుల్ రెడ్డి నగర్ నాయకులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారత్ రాష్ట్ర సమితికి పటిష్టమైన నాయకత్వాన్ని రూపొందిద్దామని తెలంగాణ తొలి విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్కు చెందిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు సోమా శ్రీనివాస్ గుప్తల నేతృత్వంలో నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల మాజీ మంత్రి సబితా రెడ్డి సగృహానికి వెళ్లి మాజీ మంత్రి సబితా రెడ్డి, బి ఆర్ ఎస్ యువ నేత కార్తీక్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా స్థానిక నాయకులు, యువకులు కలిశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అందుకోసం రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు.బి ఆర్ ఎస్ యువనేత పి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకత్వం పటిష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని 9 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అందుకోసం రాష్ట్ర ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారన్నారు. ప్రతి బస్తి, ప్రతి గ్రామం ప్రతి వార్డు లో పార్టీ నాయకత్వాన్ని పటిష్టపరిచేందుకు శక్తి వంచన లేకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన వారిలో మైలార్ దేవ్ పల్లె డివిజన్ బిఆర్ఎస్ యువ నాయకులు అక్కేం రఘు యాదవ్ , పార్టీ నాయకులు నోముల రాము యాదవ్ , బండ రాజేష్ యాదవ్, జై భగవాన్ దాస్ , కొంపల్లి జగదీష్, అరుణ్ ముదిరాజ్, కిషోర్, రవి ముదిరాజ్ , సోమ సందీప్ , కార్తీక్ , ఆకుల శ్రీనివాస్ , పూజారి రవి , బెల్లంపల్లి శీను ,శివ కురుమ, నవీన్ ముదిరాజ్ , అంగత్ భాయ్ , రామకృష్ణ , రిషి , రెనాల్ట్ , రాయుడు , రాజ్ కుమార్ , భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గుంతల మయంగా చిలుకూరు రహదారి

**ప్రమాదాల గురవుతున్న వాహనదారులు**
**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**
**దారులు దారుణం ప్రయాణం నరకం**
**భారీ వర్షాలకు చెరువును తలపిస్తున్న రహదారి**
**రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి**





మొయినాబాద్ సెప్టెంబర్ 09 (ప్రభాత ఉదయం) మొయినాబాద్ మండలంలోని చిలుకూరు నుంచి మొయినాబాద్ కు వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతల మయంగా మారి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ... వారం రోజుల్లో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అధికారులు సానుకూలంగా స్పందించారని , పదిహేను రోజుల్లో చేయించకపోతే రవాణా శాఖ మంత్రి దగ్గరికి వెళ్తామని గ్రామస్తులు అన్నారు.లేదని ఎడతెరిపిహౌ కురుస్తున్న వర్షాలకు మీటర్ లోతు గుంతలు చెరువును తలపిస్తున్న రోడ్డుపహౌసోమవారం అంగడికి వెళ్లాలంటే నరకం చూస్తున్నామని గ్రూప్ మహిళలు డబ్బులు కట్టడానికిహౌ ఎండాకాలం దుమ్ముతో ధూళితో డస్ట్ ఎలర్జీతో వర్షాకాలం గుంతలతో కొన్ని సంవత్సరాల నుంచి ఎంతో ఇబ్బందులు పడుతున్నామని చిలుకూరు నుంచిహౌమొయినాబాద్ వెళ్లే దారి వర్షాకాలం గుంతలమయంతో నీళ్లతో నిండి చెరువుల కనిపిస్తుందని ఈ గుంతల్లో వాహనాలు వెళ్లడంతో ఆ గుంతలు మరింత లోతుగా ఏర్పడి ప్రమాదకరంగా మారాయి గ్రామస్తులు దీంట్లో వర్షపు నీరు చేరడంతో అడుగడుగునా మీటర్ లోతు గుంతలు ఎంతో తెలియక ద్విచక్ర వాహనాలు గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి సంబంధిత అధికారులు పట్టించుకుని తొందరగా చేయించాలని మొయినాబాద్ మండలం లో చిలుకూరు గ్రామపంచాయతీ మేజర్ గ్రామపంచాయతీగా పేరుకు మాత్రమే ఉందనిహౌప్రభుత్వాలు మారిన రోడ్డు మాడట్లేదని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఈ రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపించడం లేదని గ్రూప్ డబ్బులు కట్టేందుకు వెళ్లాలంటే చిలుకూరు నుంచిహౌ హిమాయత్ నగర్ మీదుగా వెళ్లాలంటే ఎనిమిది నుండి తొమ్మిది కిలోమీటర్ల దూరం అవుతుందని ఆటోలో వెళ్లాలంటే 60 రూపాయలు అవుతుందని చిలుకూరు నుంచిహౌ మొయినాబాద్ మూడు కిలోమీటర్ల అవుతుందని గ్రామస్తులు ప్ వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని ఈ రోడ్లకు మరమ్మతులు తొందరగా జరిపించి శాశ్వత పరిష్కారం చూపించాలని చిలుకూరుహౌగ్రామస్తులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల జరగడం లేదని చలో మండల ఆఫీస్ ముట్టడించారు పంచాయతీరాజ్, డి ఈ విజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.పురాణం వీరభద్రస్వామి, దర్గా ప్రభు, కనగళ్ల రాజు, జేకరయ్య ,ఖదీర్ ,జొన్నాడ రాజు, కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు

## ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన కొత్తకోట మండల నాయకులు

**ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి**

దేవరకద్ర(చిన్నచింతకుంట) సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి ఇటీవల మరణించడంతో కొత్తకోట మండలం నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సోమవారం చిన్నచింతకుంట మండలంలోని దమగ్నపూర్ గ్రామంలో స్వర్గీయ గవినోళ్ల కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మధుసూదన్ రెడ్డి ను పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్లు మూలమల్ల భీమ్ రెడ్డి , జున్ను వెంకటనారాయణ , మాజీ రైతు సంఘ సభ్యులు రవీందర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ శంకర్ యాదవ్ , మదనాపురం మాజీ సర్పంచ్ వేమన , సీనియర్ నాయకులు వడ్డే రాములు, లిఫ్ట్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ భాస్కర్, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు కదిరె సాయిలు యాదవ్, కానయాపల్లి గోకరన్న, దేవరకద్ర నియోజకవర్గ జిఎం ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.



స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి




తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు

## భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు

కొత్తకోట,సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత,పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వము ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం కార్మికులు తాసిల్దారు కార్యాలయము ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ వెంకటేశ్వర్లకు వినతి ఈ సందర్భంగా సిఐటియు ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రభుత్వం ద్వారా నడుస్తున్న వెల్ఫేర్ బోర్డు నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం ద్వారా భావన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. 1996 భావన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధన ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించి వారి ఆమోదంతోనే బోర్డు నిధులను ఖర్చు చేయాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా అడ్వైజర్ కమిటీని నియమించకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టానారంగా ఒక వెయ్యి ఐదు కోట్లు సివిల్ సప్లై శాఖకు 500, కోట్లు బీసీ సబ్ ప్లాన్ కు సి ఎస్ సి వైద్య పరీక్షల పేరుతో 300,కోట్లు ఐటిఐ పేరుతో 325, కోట్లు ఆయుష్మాన్ భారత్ కు 92,కోట్లు మొత్తం 2000,కోట్లకు పైగా నిబంధనలకు విరుద్ధంగా దుబార ఖర్చు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చి అధిక సంఖ్యకులు బడుగు వర్గాలున్న నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలనికోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కే వెంకటయ్య,టౌన్ అధ్యక్షులు గొల్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, లక్ష్మన్న, కురుమన్న, డి రాములు,సి రమేష్, జయ రాములు, వెంకటేష్, మేదరి కురుమూర్తి,అంజి,ఎస్ నారాయణ,ఎన్ ఆంజనేయులు, జె బాలయ్య,సి రాజు, పి నరేందర్,కురుమూర్తి,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి ఎంతో దోహదం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**
**కొత్తకోటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**




ఎల్ఓసి అందజేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

కొత్తకోట, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వైద్యం అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దేవరకద్ర నియోజక`వర్గం శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ వార్డులలో లబ్ధిదారులకు వారి ఇంటి ఇంటికి తిరుగుతూ సీఎం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట పట్టణ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాసులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయెజ్, కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ సభ్యులు జె ఎం మీషేక్, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు,పిమోహన్ రెడ్డి, కదిరే సాయిలు యాదవ్, మధ్యమోని అంజన్న యాదవ్, కదిరే మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని టీపీసీసీ అధ్యక్షులుగా నియమించడం సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం

**టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**



పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సన్మానిస్తున్న డాక్టర్ సత్యం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర నూతన టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... ఎన్ఎస్ యూఐ యూత్ కాంగ్రెస్, పీసీసీలో అనేక హోదాలలో పనిచేసి సుదీర్ఘ కాలంగా పార్టీకి విశేష సేవలు అందిస్తున్న యంగ్ డైనమిక్ లీడర్, ఎమ్మెల్సీ, బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అని అన్నారు. పార్టీ పట్ల అంకితభావం అచంచలమైన విశ్వాసంతో నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవంలో తనవంతు పాత్ర పోషించిన నాయకుడుగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర 4వ టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైనందుకు అభినందనలు తెలియచేసారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



బన్సీలాల్ నగర్ లో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద పూజలు చేస్తున్న ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో



అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డిస్తున్న ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి: రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ ఆయా మండపాల నిర్వాహకులకు సూచించారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో ని శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడిని ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రోలు దర్శించుకున్నారు. అనంతరం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రోలు వడ్డించారు.ఈ ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు శ్రీనివాస సేవా సమితి కమిటీ సభ్యులు వెంకటేష్, సాయి కిరణ్, దినేష్, ఉదయ్, రాహుల్, సుజీత్, జగన్, శివ, కేశవ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.




కాళోజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుకేషని

## అన్యాయాన్ని ఎదిరించే వాడే..నాకు ఆరాధ్య దైవం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి కాళోజి: మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషని

**మున్సిపల్ కార్యాలయంలో..ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి ఉత్సవాలు**

కొత్తకోట, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) అన్యాయాన్ని ఎదిరించే వాడే..నాకు ఆరాధ్య దైవం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి కాళోజి నారాయణరావు అని కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖీషని విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన..ప్రజా కవి కాళోజి 111వ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పోగాకు సుఖే షిని విశ్వశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు .ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వశ్వర్ మాట్లాడుతూ..అన్నం రాశులు ఒక చోట..ఆకలి మంటలు మరో చోట అంటూ ప్రపంచానికి చాటి చెప్పిన కాళోజి రచనలు మనకు ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్,మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,చీర్ల నాగన్న సాగర్,తిరుపతయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డికే అరుణ

## పార్టీ సభ్యత్వాన్ని భారీ ఎత్తున చేపట్టాలి: ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్,సెప్టెంబర్9(ప్రభాత ఉదయం) పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్ నగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై నిర్వహించిన సమావేశానికి పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే రామ చంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి , రాష్ట్ర నాయకులు ఎగ్గని నరసింహులు గారు, రమేష్ గౌడ్ ,నాగేశ్వర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులుబిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నల్లాల్లో నీళ్ల రాక కోసం బిందెలు పెట్టిన ప్రజలు.. వ్యవసాయ బోరు నుండి తాగునీటిని తీసుకెళ్తున్న ప్రజలు

## కొండాపురం గ్రామంలో తాగునీటి ఎద్దడి

**పట్టించుకోని అధికారులు.. వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్న గ్రామస్థులు**

గద్వాల(కేటిదొడ్డి), సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామ పంచా యతీలో గత వారం రోజుల నుంచి తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి త్రాగునీటిని అందించేవారు. అయితే మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న త్రాగు నీటి సరఫరా కొన్ని వార్డులకు సరఫరా కాకపోవడంతో ప్రజలు దాహార్తి సమస్యను ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం పనులు వదులు కుని వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగు నీటి సమస్యను పరిష్కరించడంలో అటు అధికారులు, ఇటు పాలకులు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



తెలంగాణ కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్య పర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమ కారుడు కాళోజీ నారాయణరావు అనిప్రియ దర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.కలందర్ బాష అన్నారు. తెలంగాణ భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు సేవలను, వారి రచనలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కలందర్ బాష మాట్లాడుతూ... స్వతంత్ర భారతంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారని చెప్పారు. తన కలంతో ఎన్నో కవితలు రాసి ప్రజలను, యువకులను ప్రభావితం చేసిన గొప్ప కవి కాళోజీ అని అన్నారు. కాళోజీ ఖలీల్ జిబ్రాన్ వ్రాసిన ప్రాఫిట్ రచనను జీవనగీతగా రచించారని, ఇటువంటి ఉత్తను రచనలు విద్యార్థినులు, చదివి తమ జీవితాల్లో ఉన్నత ఆశయాలు ఏర్పరచుకోవాలని సూచించారు. గద్వాల ప్రాంతం కూడ సాహిత్యానికి ఎంతో సేవచేసిందని ఈ ప్రాంత భాషలో విద్యార్థినులు రచనలు చేయుటకు ప్రయత్నంచాలని తెలియజేసారు. ఈ కార్యక్రమములో అధ్యాపక, అధ్యాపకేతర బృందము, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు అండగా నిలుద్దాం మానవత్వాన్ని చాటుకుందాం

**మైనంపల్లి సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ కృషి అమోఘమైంది:టీ.పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**



మీడియాతో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం) అకాల వర్షాలతో అతలాకుతలం అయిన ఖమ్మం ప్రజానీకాన్ని అన్ని విధాలుగా అందుకునేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని టీ.పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఖమ్మం ప్రజల సహాయార్థం నిత్యావసర వస్తువులను అందించే కార్యక్రమాన్ని కొంపల్లిలోని మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ...అకాల వర్షాలతో ఖమ్మం ప్రజలు ఆస్తులతో పాటు అప్పులను పోగొట్టుకున్నారని ఇలాంటి కష్ట సమయంలో వారిని మానవత దృక్పథంతో ప్రజలందరూ అందుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు శ్రీశైలం గౌడ్, నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.